www.kalamjyothi.com

కలం జ్యోతి

తెలుగు దినపత్రిక

బుధవారం
14.10.2026

గొప్ప ప్రారంభం

తేది : 14 అక్టోబర్, 2026

ఇమేజ్ కాన్సెప్ట్స్ వారి

ఇమేజ్

డిజిటల్స్

ఫ్లెక్స్ ప్రింటింగ్ | రేడియం | గిఫ్ట్ ఆర్టికల్స్




LED లైటింగ్ బోర్డ్స్ | లేజర్ ఎంగ్రేవింగ్ & కటింగ్ | ఐడీ కార్డు ప్రింటింగ్
కలర్ జిరాక్స్ | నంబర్ ప్లేట్స్ | ఫోటో ఫ్రేమ్స్ | టీ-షర్టు & కప్ ప్రింటింగ్

8464855812

గొడ్ల అంగడి ఎదురుగా, డీసీసీ బ్యాంక్ ప్రక్కన, వెల్లంపల్లి రోడ్

పరకాల

నేడు అట్ల బతుక్కమ్మ



అశ్వయుజ మాసంలో 5వ రోజు అట్ల బతుకమ్మ ను చేస్తారు. తంగేడు పూలు, గునుగు పూలు, చామంతి పూలు, మందార పూలు, గుమ్మడి పూలను అయిదంతరాలుగా పేర్చి ఈ బతుకమ్మను తయారు చేస్తారు. ఈ బతుకమ్మకు గోధుమ అట్లు లేదా బియ్యం పిండెతో చేసిన దోశలు నైవేద్యంగా సమర్పిస్తారు.



గాయత్రీదేవిగా భద్రకాళి దర్శనం

కలంజ్యోతి, హన్మకొండ (అక్టోబర్ 13) : భక్తుల కొంగుబంగారమైన భద్రకాళి దేవస్థానంలో శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. దసరా నవరాత్రులలో భాగంగా మూడో రోజు అమ్మవారు శ్రీ గాయత్రీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చి విశేష పూజలు అందుకున్నారు. వేదమాత గాయత్రీదేవి అవతారంలో దర్శనమిచ్చిన భద్రకాళి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు ఆచరించేందుకు ఉమ్మడి వరంగల్ జిల్లా నలుమూలల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ ప్రాంగణం భక్తుల జయజయ ధ్వానాలు, అమ్మవారి నామస్మరణతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు.

ప్రా॥ మోర్తాల రాజేష్



గొప్ప ప్రారంభం

తేది : 14 అక్టోబర్, 2026

ఇమేజ్ డిజిటల్స్

ముఖ్య అతిథి :
గౌ॥శ్రీ సీతీష్ బాబు గారు
ఏసీపీ-పరకాల



ఫ్లెక్స్ ప్రింటింగ్ | రేడియం | గిఫ్ట్ ఆర్టికల్స్

LED లైటింగ్ బోర్డ్స్ | లేజర్ ఎంగ్రేవింగ్ & కటింగ్ |
ఐడీ కార్డు ప్రింటింగ్ | కలర్ జిరాక్స్
నంబర్ ప్లేట్స్ | ఫోటో ఫ్రేమ్స్ | టీ-షర్టు | కప్ & మగ్ ప్రింటింగ్

గొడ్ల అంగడి ఎదురుగా, కుంకుమేశ్వర ఆలయం దగ్గర, వెల్లంపల్లి రోడ్
డిసిసి బ్యాంక్ ప్రక్కన, పరకాల

8464 855 812

కలంజ్యోతి
తెలుగు దినపత్రిక
2
బుధవారం 14.10.2026
www.kalamjyothi.com

పట్టభద్రులు ఓటరుగా నమోదు కావాలి

అర్హులందరినీ నమోదు చేయడమే లక్ష్యం



కలంజ్యోతి, సంగెం (అక్టోబర్ 13) : గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని సంగెం మండలంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు విస్తృత స్థాయిలో పట్టభద్రుల ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని ముమ్మరంగా చేపట్టాయి. పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశాల మేరకు, బీఆర్ఎస్ జిల్లా నాయకులు నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు రావు, మాజీ జడ్పీటీసీ గూడా సుదర్శన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పసునూరి సారంగపాణి సూచనలతో మండల కోఆర్డినేటర్ యర్రా బాలకృష్ణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం కొనసాగుతోంది. మండలంలోని వివిధ గ్రామాల్లో బీఆర్ఎస్ క్లస్టర్ ఇన్‌చార్జిలు బొమ్మల శంకర్, ముసుకుంట్ల చంద్రశేఖర్, చిర్ర రాజకుమార్, వెంకటేష్, అశోక్ యాదవ్ ఆధ్వర్యంలో గ్రామాల వారీగా అర్హులైన పట్టభద్రులను సంప్రదిస్తూ, నమోదుకు అవసరమైన వివరాలను సేకరిస్తున్నారు. ఒక్క అర్హత కలిగిన పట్టభద్రుడు కూడా మిగిలిపోకుండా పార్టీ నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేస్తూనే, ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు ప్రాధాన్యతపై విస్తృత అవగాహన కల్పిస్తున్నారు. చల్లా ధర్మారెడ్డి సూచనల మేరకు ప్రతి గ్రామంలో అర్హులైన పట్టభద్రులను గుర్తించి ఓటర్లుగా చేర్పించడమే ప్రధాన లక్ష్యంగా పార్టీ శ్రేణులు ముందుకు సాగుతుండటంతో మండలంలో నమోదు ప్రక్రియ అత్యంత చురుగ్గా సాగుతోంది.



ఉపసర్పంచ్‌పై ఎంపీడీవోకు ఫిర్యాదు

కలంజ్యోతి, చెన్నారావుపేట (అక్టోబర్ 13) : మండలంలోని లింగగిరి గ్రామ పంచాయతీ వార్డు సభ్యురాలిగా ఎన్నికై ఉపసర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టిన సప్పిడి ప్రియాంక గత నాలుగు నెలలుగా గ్రామసభలకు, జనరల్ బాడీ సమావేశాలకు హాజరు కావడం లేదని ఆరోపిస్తూ పలువురు వార్డు సభ్యులు మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) సాయి శివానంద్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. పంచాయతీ కార్యకలాపాలను నిర్లక్ష్యం చేస్తూ సమావేశాలకు రాని ఉపసర్పంచ్‌ను తక్షణమే విధుల నుంచి తప్పించేలా నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని వారు అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా వైస్ చైర్మన్ మాదారపు చరణ్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మంద సోమయ్య, సీనియర్ నాయకులు చీకటి పెద్దరాజు, వార్డు సభ్యులు మల్లం సాగర్, తాడేం ప్రభాకర్, పెరుమాండ్ల సునీత, ఈసంపెల్లి మమత, ఎల్లమ్మ, తదితరులు పాల్గొన్నారు.



వివాద స్థలంలో హెచ్చరిక బోర్డు

ఆర్డీఓ ఆదేశాలతో అధికారుల చర్యలు

గొడవలు జరగకుండా ముందస్తు రక్షణ

కలంజ్యోతి, ఇల్లంతకుంట (అక్టోబర్ 13) : రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని అనంతారం గ్రామంలో భూ వివాదం నేపథ్యంలో రెవెన్యూ అధికారులు హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. గ్రామ పరిధిలోని సర్వే నంబర్లు 119/ఇ, 122/ఆ పరిధిలో ఉన్న భూమికి సంబంధించి రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీఓ) ఆదేశాల మేరకు మండల రెవెన్యూ అధికారులు ఈ చర్యలు చేపట్టారు. అనంతారం గ్రామానికి చెందిన వొల్లాల నర్సయ్య, ఆయన అన్నకు సంబంధించిన భూముల మధ్య వివాదం కొనసాగుతుండటంతో ఎలాంటి గొడవలు, అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు రక్షణ చర్యల్లో భాగంగా హెచ్చరిక బోర్డు పాతినట్లు అధికారులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సంతోష్, గ్రామ జీపీఓ రాజు, వొల్లాల నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.



కలంజ్యోతి

తెలుగు దినపత్రిక

3

బుధవారం 14.10.2026

www.kalamjyothi.com

ఖర్గేతో అనిల్‌కుమార్ భేటీ

కాంగ్రెస్ పార్టీ బలోపేతంపై చర్చ

కలంజ్యోతి, నర్సాపూర్ (అక్టోబర్ 14) : తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ఉపాధ్యక్షులు గాలి అనిల్ కుమార్ మంగళవారం న్యూఢిల్లీలోని ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అధినేతకు గాలి అనిల్ కుమార్ పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం, ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, తెలంగాణలో పార్టీ సంక్షేమ పథకాలు, ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు చేపడుతున్న చర్యలను అనిల్ కుమార్ ఏఐసీసీ అధ్యక్షుడికి వివరించారు. పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు నిరంతరం సమన్వయంతో కృషి చేయాలని ఖర్గే ఈ సందర్భంగా సూచించారు.





రవి ముదిరాజ్ మృతికి ఘన నివాళి

కలంజ్యోతి, నర్సంపేట (అక్టోబర్ 13) : వరంగల్ జిల్లా నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని ద్వారకపేట ఏడో వార్డుకు చెందిన ముత్యం రవి ముదిరాజ్ అనారోగ్యంతో కన్నుమూశారు. విషయం తెలుసుకున్న బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు, నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్, తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ మృతుని పార్థివదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేయడంతో పాటు వారికి అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నర్సంపేట మండల కార్యదర్శి నూనె రంజిత్ కుమార్ ముదిరాజ్, మారపాక రమేష్ ముదిరాజ్, ముదిరాజ్ కుల సంఘం నాయకులు మిట్టపల్లి శ్రీనివాస్ ముదిరాజ్, నూనె కుమారస్వామి ముదిరాజ్, వేమ స్వామి, సంగినేని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, భూసాని శివకుమార్ ముదిరాజ్, కూరాకుల నవీన్, వేమ కట్టయ్య, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



కూరగాయలతో సుందర అలంకరణ

అన్నమే పరబ్రహ్మ స్వరూపం

అన్నపూర్ణగా దుర్గమ్మ దర్శనం

కలంజ్యోతి, ఇల్లంతకుంట (అక్టోబర్ 13) : రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం కందికట్కూర్ బస్టాండ్‌లో కొలువుదీరిన దుర్గా మాత శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శ్రీ అన్నపూర్ణాదేవి దివ్య అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. దసరా నవరాత్రులను పురస్కరించుకుని అమ్మవారిని వివిధ రకాల కూరగాయలు, పచ్చని ఆకులు, సుగంధ పుష్పమాలలతో అత్యంత వైభవంగా, శోభాయమానంగా ముస్తాబు చేశారు.

అమ్మవారి దివ్యరూపం, ఇరువైపులా గంభీరంగా కొలువుదీరిన సింహాల ప్రతిరూపాలు, ఎర్రని వెలుగులీనే కాంతులతో దేదీప్యమానంగా వెలుగొందుతున్న పూజా మండపం భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అన్నమే పరబ్రహ్మ స్వరూపమనే పరమ పవిత్ర సందేశాన్ని చాటిచెబుతూ అన్నపూర్ణాదేవి అవతారంలో కొలువుదీరిన జగన్మాతను దర్శించుకునేందుకు గ్రామస్తులతో పాటు పరిసర ప్రాంతాల భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

కూరగాయలతో అమ్మవారిని శాకంబరీ దేవిగా కొలవడం నిండైన భక్తిభావానికి, సకల ప్రాణికోటికి ఆధారమైన ప్రకృతి పట్ల గౌరవానికి, రేయింబవళ్లు శ్రమించే అన్నదాతల కష్టానికి సజీవ ప్రతీకగా నిలిచింది. ప్రతి ఇంటా అన్నపూర్ణమ్మ చల్లని కటాక్షం నిండాలని, కర్షకుల పంటలు సమృద్ధిగా పండి పాడిపంటలతో గ్రామాలు వర్ధిల్లాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో జీవించాలని భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మనసారా వేడుకున్నారు.



ఎమ్మెల్సీ కోఆర్డినేటర్‌గా తప్పేట రమేష్

- సన్నాహక సమావేశంలో నియామకం
- సర్వోత్తంరెడ్డి గెలుపునకు పిలుపు

కలంజ్యోతి, చెన్నారావుపేట (అక్టోబర్ 13) : చెన్నారావుపేట మండల ఎమ్మెల్సీ ఎన్నికల కోఆర్డినేటర్‌గా కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పేట రమేష్ ఎన్నికయ్యారు. స్థానిక కాంగ్రెస్ మండల కార్యాలయంలో మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ అధ్యక్షతన ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు ఈ సమావేశంలో పాల్గొన్న నియోజకవర్గ ఎమ్మెల్సీ కోఆర్డినేటర్ సతీష్ రెడ్డి మాట్లాడుతూ తప్పేట రమేష్ నియామకాన్ని అధికారికంగా ప్రకటించారు. రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి సర్వోత్తంరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించేందుకు పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు క్షేత్ర స్థాయిలో సమన్వయంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్లు భూక్య గోపాల్ నాయక్, మొగిలి వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి, ఉపసర్పంచ్ దొంతి శ్రీను, సొసైటీ డైరెక్టర్ మంద యాకయ్య గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోరే కుమారస్వామి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు, ఉపసర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు బండి హరీష్, ఉపసర్పంచ్ కొర్ర మోహన్, కుండే కుమారస్వామి, తోట రాము, కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.



కలంజ్యోతి
తెలుగు దినపత్రిక
బుధవారం 14.10.2026
4
www.kalamjyothi.com

సాగునీరు లేక పంటల విలవిల



- చేతికొచ్చే దశలో ఎండుతున్న చేలు
- మిడ్ మానేరు చెంతనే ఉన్నా కరవు
- ప్రభుత్వ నిర్లక్ష్యంపై రైతుల ఆగ్రహం
- నీరిచ్చి ఆదుకోవాలని విజ్ఞప్తి

కలంజ్యోతి, ఇల్లంతకుంట (అక్టోబర్ 13) : రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం కందికట్కూర్ గ్రామంలో సాగునీరు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మిడ్ మానేరు జలాశయానికి అత్యంత సమీపంలో ఉన్న వ్యవసాయ పొలాలకు సైతం సాగునీరు విడుదల చేయకపోవడంతో ఎకరాలకు ఎకరాల పంటలు ఎండిపోతున్నాయని రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పంటల సాగు కోసం రైతులు అప్పులు చేసి భారీగా పెట్టుబడులు పెట్టారు. పంట చేతికి వచ్చే అత్యంత కీలక దశలో సాగునీరు అందకపోవడంతో కళ్లముందే చేలు ఎండిపోతుండటాన్ని చూసి అన్నదాతలు కన్నీరుమున్నీరవుతున్నారు. ఇప్పటికే వ్యవసాయం కోసం తెచ్చిన అప్పులను ఎలా తీర్చాలో పాలుపోక తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

మిడ్ మానేరు ప్రాజెక్టు సమీపంలోనే తమ పొలాలు ఉన్నప్పటికీ చుక్క నీరు అందకపోవడంపై రైతులు తీవ్ర అసంతృప్తి, ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని, పొలాలకు సాగునీరు అందించడంలో ఘోరంగా విఫలమైందని వారు మండిపడుతున్నారు.

ఇప్పటికైనా ప్రభుత్వం, సంబంధిత నీటిపారుదల శాఖ అధికారులు తక్షణమే స్పందించి కందికట్కూరు గ్రామ రైతుల సాగునీటి సమస్యను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని అన్నదాతలు డిమాండ్ చేస్తున్నారు. పంటలకు అవసరమైన మేరకు మిడ్ మానేరు నుంచి నీటిని వెంటనే విడుదల చేసి ఎండిపోతున్న చేలను కాపాడాలని, ప్రభుత్వం ఏమాత్రం ఆలస్యం చేయకుండా తమను ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

పోలీసులపై అసత్య ప్రచారం

ఇద్దరు వ్యక్తుల అరెస్ట్, రిమాండ్

కఠిన చర్యలు తప్పవన్న సీఐ

కలంజ్యోతి, ఎల్లారెడ్డిపేట (అక్టోబర్ 13) : గంభీరావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసు విషయంలో దర్యాప్తునకు సహకరించకుండా, అడిగిన వివరాలు ఇవ్వకుండా ఎస్సైతో పాటు ఇతర పోలీసులపై అసత్య ప్రచారం చేస్తూ వ్యక్తిగతంగా కించపరిచే కథనాలు ప్రచురించిన ఇద్దరిని పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసుల విచారణను తప్పుదారి పట్టించేలా వ్యవహరించిన ఏక్‌దమ్ న్యూస్ పత్రిక ఎడిటర్, నూకలమర్రి గ్రామానికి చెందిన పోతూరి శేఖర్, మంచిర్యాలకు చెందిన రాతిపల్లి సంపత్‌లపై కేసు నమోదు చేసి మంగళవారం కరీంనగర్‌లో అదుపులోకి తీసుకున్నామని, అనంతరం రిమాండ్ నిమిత్తం న్యాయస్థానానికి తరలించినట్లు ఎల్లారెడ్డిపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఓ.వెంకటేష్ వెల్లడించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ విలేకరులు వార్తలు రాసే సమయంలో వాస్తవాలు, పూర్వాపరాలు తెలుసుకోకుండా వ్యక్తిగత దూషణలకు దిగినా, అసత్య కథనాలు ప్రచురించినా, సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేసినా ఉపేక్షించేది లేదని, అలాంటి వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.





ఏడుపాయలకు భక్తుల పాదయాత్ర





కలంజ్యోతి, నర్సాపూర్ (అక్టోబర్ 14) : మండల పరిధిలోని సాధులనగర్‌కు చెందిన భక్తులు ఏడుపాయల వనదుర్గా భవానీ అమ్మవారి దర్శనార్థం కాలినడకన పాదయాత్రగా బయలుదేరి వెళ్లారు. దుర్గాభవాని మాలధారణ చేసిన భక్తులు ఉదయం సాధులనగర్ నుంచి కాలినడకన బయలుదేరి ఏడుపాయల క్షేత్రానికి చేరుకుని వనదుర్గా మాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. లోకకల్యాణార్థం అమ్మవారు అందరినీ చల్లగా చూడాలని, సకల శుభాలు ప్రసాదించాలని ఈ సందర్భంగా వారు వేడుకున్నారు. ఈ పాదయాత్ర కార్యక్రమంలో సాధులనగర్ గ్రామానికి చెందిన దుర్గాభవాని మాత భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



లక్ష్మీనర్సు మృతి తీరని లోటు

నివాళులర్పించిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు

కలంజ్యోతి, నర్సంపేట (అక్టోబర్ 13) : నర్సంపేట మండలం గురిజాల గ్రామానికి చెందిన ప్రముఖ సీనియర్ కమ్యూనిస్టు నాయకుడు మర్ద లక్ష్మీనర్సు అకాల మరణం చెందడంతో గ్రామంలో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి. ప్రజా సమస్యలపై నిరంతరం తనదైన శైలిలో స్పందిస్తూ, పేదలు, సామాన్యుల పక్షాన నిలిచిన ఆయన మృతి పట్ల పలువురు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. లక్ష్మీనర్సు పార్థివదేహంపై గురిజాల బీఆర్ఎస్ గ్రామ కమిటీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేయడంతో పాటు వారి దుఃఖంలో తామూ భాగస్వాములమని భరోసానిచ్చారు. ప్రజాసేవకే అంకితమైన లక్ష్మీనర్సు మరణం గ్రామానికి తీరని లోటని నాయకులు ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో మోటూరి రవి, బండారి రమేష్, బండారి మల్లయ్య, అల్లి రవి, గజ్జి శ్రీరామ్, పత్రీ కుమారస్వామి, మర్ద నవీన్, మర్ద అనిల్, మర్ద కుమారస్వామి, దూడల ప్రకాష్, తదితరులు పాల్గొని నివాళులర్పించారు.



కలంజ్యోతి

తెలుగు దినపత్రిక

5

బుధవారం 14.10.2026

www.kalamjyothi.com



బాధిత కుటుంబానికి యూత్ అండ

కలంజ్యోతి, చెన్నారావుపేట (అక్టోబర్ 13) : మండలంలోని పాత మగ్గంపురం గ్రామానికి చెందిన కోడిపుంజుల పుల్లయ్య ఇటీవల మృతి చెందడంతో అంబేద్కర్ విజనరీ యూత్ కమిటీ సభ్యులు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మృతుని చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. బాధిత కుటుంబానికి భరోసానిస్తూ కమిటీ సభ్యులు 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఆపద సమయంలో నిరుపేద కుటుంబానికి తమ వంతు సాయంగా నిలవడం ఎంతో అభినందనీయమని గ్రామస్థులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ అలవల శ్రీనివాస్, వార్డు సభ్యులు జన్ను రమేష్, అంబేద్కర్ విజనరీ యూత్ కమిటీ అధ్యక్షులు గద్దల ప్రశాంత్, యూత్ సభ్యులు పాల్గొన్నారు.



ఈశాన్య రుతుపవనాల రాక

- కోస్తాంధ్రలో విస్తారంగా వర్షా లు
- తెలంగాణలో చల్లబడనున్న వాతావరణం
- రైతులు అప్రమత్తంగా ఉండాలి : వాతావరణ శాఖ

కలంజ్యోతి, హైదరాబాద్ (అక్టోబర్ 13) : ఈశాన్య రుతుపవనాల రాకతో తెలుగు రాష్ట్రాల్లో రానున్న రోజుల్లో వర్షాల తీవ్రత గణనీయంగా పెరగనుంది. నైరుతి రుతుపవనాలు నిష్క్రమిస్తున్న తరుణంలో ఈశాన్య రుతుపవనాలు వేగంగా దూసుకొస్తున్నాయి. బంగాళాఖాతంలో చోటుచేసుకుంటున్న వాతావరణ మార్పులు, తేమతో కూడిన గాలుల తీవ్రత వల్ల అక్టోబర్ 15వ తేదీ నుంచి కోస్తాంధ్ర తీర ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు విస్తారంగా కురిసే అవకాశముందని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు.

తెలంగాణలో చల్లబడనున్న వాతావరణం..

తెలంగాణ రాష్ట్రంలోనూ అక్టోబర్ 17వ తేదీ నుంచి వర్షాల ప్రభావం క్రమంగా పెరగనుంది. దక్షిణ, తూర్పు, మధ్య తెలంగాణ పరిధిలోని జిల్లాల్లో అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే సూచనలు కనిపిస్తున్నాయి. అప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా పొడి వాతావరణం, రాత్రిపూట స్వల్ప చలి గాలులు కొనసాగినప్పటికీ, 17వ తేదీ తర్వాత ఆకాశం మేఘావృతమై ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పడతాయని నిపుణులు అంచనా వేశారు.

రైతులు అప్రమత్తంగా ఉండాలి..

ఈశాన్య రుతుపవనాల రాకతో వాతావరణంలో సీజనల్ మార్పులు చోటుచేసుకుంటున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ముఖ్యంగా తీర ప్రాంత ప్రజలు, రైతాంగం ఈ వర్ష సూచనను గమనించి వ్యవసాయ పనుల్లో తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు.

అన్నపూర్ణగా దర్శనమిచ్చిన అమ్మవారు

గంగాధర క్షేత్రంలో వైభవంగా పూజలు

కలంజ్యోతి, ఇల్లంతకుంట (అక్టోబర్ 13) : మండలంలోని ప్రసిద్ధ గంగాధర క్షేత్రంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు శ్రీ అన్నపూర్ణాదేవి దివ్యాలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ పవిత్ర సందర్భాన్ని పురస్కరించుకుని ఆలయ ప్రాంగణంలో ఘనంగా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఉదయాన్నే అమ్మవారికి విశేష అభిషేకాలు, ప్రత్యేక పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం అన్నపూర్ణాదేవిగా అమ్మవారిని శోభాయమానంగా అలంకరించి వేదమంత్రోచ్చారణల నడుమ విశేష పూజలు చేశారు. ఆలయంలో చేపట్టిన అన్నప్రసాద వితరణలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ పూజా కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు మూగు నాగరాజు శర్మ పాల్గొన్నారు.







కలం జ్యోతి
తెలుగు దినపత్రిక

బాలివుడ్‌లోకి కృతిశెట్టి

ఉప్పెన చిత్రంతో గుర్తింపు తెచ్చుకున్న కృతి శెట్టి త్వరలోనే బాలివుడ్ చిత్రసీమలో అడుగుపెట్టనున్నారు. రోహిత్ శెట్టి వద్ద పనిచేసిన విభి ఫోడ్గాంకర్ దర్శకత్వంలో రూపొందే రొమాంటిక్ లవ్ స్టోరిలో ఆమె నటించనున్నట్లు సమాచారం. పవిఎస్ స్టూడియోస్ బ్యానర్‌పై అభిషేక్ ఎస్ వ్యాస్ నిర్మిస్తున్న ఈ చిత్ర షూటింగ్ ఈ ఏడాది ప్రారంభం కానుండగా, ఆమె సరి-కొత్త అవతారంలో కనిపించను-న్నారు. ప్రస్తుతం జయం రవి సరసన జిని చిత్రంలో నటిస్తున్న ఆమెకు హింది చిత్రసీమలోనైనా విజయం దక్కుతుందో లేదో చూడాలి.

Printed and Published by PENDYALA JYOTHI on behalf of PENDYALA JYOTHI, Printed at Rudra Kakatiya Printers and Graphics H.no.183/85/12/38, Somidi Road, Kazipet, Warangal, 506003., Published at H.No. 30/1/426, Madikonda, Kazipet, Hanumakonda District. Telangana, 506142, Editor : RAMESH PENDYALA. Ph : 9494 009 003.